# బోధనాభ్యసన సామాగ్రి (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్)

## సైన్స్‌లో వనరుల వినియోగం

1. విద్యను త్రిధ్రువ ప్రక్రియగా వర్ణించినవారు?

జ. సన్ జాన్ డూయి

2. ఏ వయసులో ఉన్న పిల్లలకైనా సంవత్సరమంతా చాలినంత విలువైన సైన్స్ కార్యక్రమాలను ఏర్పరచడానికి పాఠశాల వాతావరణంలోను, వెలుపల అసంఖ్యాక శాస్త్రీయ అవకాశాలున్నాయి. అని పేర్కొన్నది?

జ. రూల్ ఆంథోని

3. సామాజిక వనరులను ఎన్ని రకాలుగా విభజించారు? అవి ?

జ. మూడు. 1) భౌతిక వనరులు 2) సజీవ సమాజం 3) భౌద్ధిక వనరులు

4. ప్రకృతిలోని నదులు, సరస్సులు, చెరువులు, కర్మాగారాలు, పరిశ్రమలు ఏ వనరులు?

జ. భౌతిక వనరులు

5. జంతువులు, వృక్షాలు, వ్యవసాయ క్షేత్రాలు, జంతుప్రదర్శనశాలలు, ఆస్పత్రులు ఏ వనరులు?

జ. సజీవ సమాజ వనరులు

6. వివిధ రంగాల్లోని నిష్ణాతులు, వివిధ వృత్తుల్లోని నిపుణులు ఏ వనరులు?

జ. భౌద్ధిక వనరులు

7. విజ్ఞాన శాస్త్ర బోధనలో సామాజిక వనరుల ఉపయోగానికి కారణాలని తెల్పినవారు?

జ. ఫ్రీమన్, కె. డేలింగ్, టీ ఈ లేసియన్, టివెట్ జె.ఎస్.

8. విజ్ఞాన శాస్త్ర బోధనలో సామాజిక వనరులను వినియోగించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించింది?

జ. హాన్ E.D, ఓబర్న్ ఇ.యస్, హాఫ్‌మన్ సీ.డబ్ల్యూ

9. బోధనోపకరణాల ద్వారా లభించే అభ్యసనానుభవాలను శంఖువు ఆకారంలో అమర్చినవారు ?

జ. ఎడ్గార్ డేల్

10. ఎడ్గార్ డాల్ రూపొందించిన శంఖానుభవంలో మూర్త అనుభవాలను శంఖువులో ఎక్కడ అమర్చారు?

జ. శంఖు కిందిభాగం

11. ఎడ్గార్‌డేల్ రూపొందించిన శంఖానుభవంలో శంఖువులో అమర్చిన సామగ్రి ఏ క్రమంలో ఉంది?

జ. అనుభవాల అమూర్తత్వం కింది నుంచి పైకి పెరుగుతుంది

12. అనుభవ శంఖువు పట్టీలో మూర్తత్వం ఎక్కువగా కలిగి ఉండే స్థానం?

జ. శంఖువు పీఠం

13. ఎడ్గార్ డేల్ వేటి ఆధారంగా అనుభవాల శంఖువును రూపొందించారు?

జ. మూర్త- అమూర్త మితి ఆధారంగా

14. ఓ విద్యార్థి వానపామును ప్రత్యక్షంగా పరిశీలించిన అనుభవ శంఖువులో అతని అనుభవం ఏ పట్టీలో ఉంటుంది?

జ. మొదటి పట్టీ

15. ఎడ్గార్‌డేల్ రూపొందించిన శంఖానుభవంలో వానపాము చిత్రాన్ని పరిశీలించడం ఏ పట్టీ కిందకు వస్తుంది?

జ. 9వ పట్టీ

16. మంచినీటి సరఫరా వ్యవస్థ అనేది శంఖువులో ఏ అనుభవాన్ని కలిగిస్తుంది?

జ. ప్రత్యక్ష ప్రయోగాత్మ అనుభవం

17. మాదిరిలు, మ్యూజియంలు అనుభవ శంఖువులో వేటికి చెందినవి?

జ. ప్రదర్శితాలు

18. చార్టులు, కార్టూన్‌లు, ఓవర్‌హెడ్ ప్రొజెక్టర్ వంటివి అనుభవ శంఖువులో వేటిని సూచిస్తాయి?

జ. దృశ్య సంకేతాలు

19. పుస్తకంలో మాటలు అర్థం చేసుకొని చదవడం అనే అనుభవాన్ని కల్గించేవి ?

జ. శబ్ద సంకేతాలు

20. అభ్యసన క్రియలో ముఖ్యమైన ప్రేరణ, వర్గీకరణ, సన్నివేశ కల్పనలను పరిపూర్ణం చేసేవే బోధనోపకరణాలు అని అన్నది?

జ. కార్టర్. వి. గుడ్

21. బోధన, శిక్షణ సన్నివేశాల్లో వ్యక్తుల మధ్య, సమూహాల మధ్య ఆలోచనలను పంచుకోవడానికి సమాచారాన్ని వినిమయం చేసుకోవడానికి తోడ్పడే వస్తుజాలమే దృశ్య శ్రవ్య సాధనాలు అని నిర్వచించినవారు ?

జ. ఎడ్గార్ డేల్

22. భారతదేశంలో ఇంటర్‌నెట్ సేవలు 1995 ఆగస్టు నుంచి ప్రారంభించిన సంస్థ?

జ. విదేశీ సంచార్ నిగమ్ లిమిటెడ్(VSNL)

23. PC ని కలిపే టెలిఫోన్‌లైన్ ఇంటర్‌నెట్ యాక్సిస్ కల్పించే కంపెనీలను ఏమంటారు?

జ. ఇంటర్‌నెట్ సర్వీస్ ప్రొవైడర్(ISP)

24. వెబ్‌లోని వెబ్‌పేజీలు చూసేందుకు అవసరమయ్యే సాఫ్ట్‌వేర్?

జ. బ్రౌజర్

25. మైక్రోసాఫ్ట్ ఇంటర్‌నెట్ ఎక్స్‌ప్లోరర్ అనేది దేనికి ఉదాహరణ?

జ. బ్రౌజర్

26. భారతదేశంలోని అతిపెద్ద ISP?

జ. VSNL

27. ISP సహాయం లేకుండా ఇంటర్‌నెట్ యాక్సిస్ పొందడానికి తీసుకునే కనెక్షన్?

జ. డెడికేటెడ్ ఇంటర్‌నెట్ కనెక్షన్

29. బ్రాడ్ బాండ్ అంటే?

జ. ఇంటర్నెట్‌తో నిరంతరంగా కలిపి ఉంచే హైస్పీడ్ కనెక్షన్

30. వరల్డ్ వైడ్ వెబ్ అంటే?

జ. కోట్లాది పేజీల సమాచార సముదాయాన్ని సూచించేది

31. ఇంటర్నెట్‌లో అత్యధికంగా ఉపయోగించే సర్వీసు ?

జ. ఈ మెయిల్

32. సాధారణంగా పెద్ద కంపెనీలు, యూనివర్శిటీలు ఏ ఇంటర్నెట్ కనెక్షన్‌ను తీసుకుంటాయి?

జ. డెడికేటెడ్ ఇంటర్నెట్ కనెక్షన్

33. లిస్ట్ సెర్వ్ అనేది?

జ. L- సాఫ్ట్ ఇంటర్నేషనల్ లైసెన్స్ పొందిన రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్

34. URL పూర్తిపేరు?

జ. యూనిఫార్మ్ రిపోర్ట్ లొకేటర్

35. http అంటే?

జ. హైపర్ టెక్స్ట్ ట్రాన్స్‌ఫర్ ప్రోటోకాల్

36. కంప్యూటర్లు సమాచారం ఇచ్చిపుచ్చుకునేందుకు తోడ్పడే నిబంధనల సమూహం ?

జ. ప్రోటోకాల్

37. భారత ప్రభుత్వం ఇండియా బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసును ఏ సంవత్సరంలో ప్రారంభించింది?

జ. 1930

37. 1957 నుంచి ఆకాశవాణి అనే పేరుతో పిలుస్తున్న రేడియో కార్యక్రమాలకు ప్రస్తుత పేరు?

జ. ప్రసార భారతి

38. విద్యార్థుల నైపుణ్యాలు, సామర్థ్యాలు, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి తోడ్పడేవి?

జ. ప్రయోగశాలలు

39. సమాచారాన్ని భద్రపరిచి అవసరమైన సమయంలో వేటి ద్వారా వినవచ్చు?

జ. టేప్‌రికార్డర్

40. Second Hand book of Research on Teaching అనే గ్రంథాన్ని ఎవరు రాశారు?

జ. షుల్మాన్, టామిన్

41. ప్రయోగ శాలలో ఉపాధ్యాయుని సమగ్ర పర్యవేక్షణ జరగాలంటే ప్రయోగశాల ఎలా ఉండాలి?

జ. చతురస్రాకారంగా ఉండాలి

42. యునెస్కో ప్లానింగ్ మిషన్ నిపుణుల సిఫారసులను దృష్టిలో ఉంచుకొని నిర్మించిన ప్రయోగశాల?

జ. ఉపన్యాస ప్రయోగశాల

43. ఉపన్యాస గది-ప్రయోగశాల ఉండేట్లు నిర్మించిన ప్రయోగశాల ఎవరి సూచనల మేరకు నిర్మించారు?

జ. ఆర్.హెచ్. వైట్‌హోస్

44. ప్రయోగశాలలోని పరికరాలను కొన్న వెంటనే వాటిని ఏ రిజిస్టర్‌లో నోట్ చేసి భద్రపరచాలి?

జ. ప్రవేశ పట్టి/ ఆక్సిషన్ రిజిస్టర్

45. విద్యార్థులు ప్రయోగాలు చేసేటప్పుడు వారు ఉపయోగించే పరికరాలను తీసుకున్నప్పుడు వాటి వివరాలను ఏ రిజిస్టర్‌లో నమోదు చేయాలి?

జ. ఇష్యూ రిజిస్టర్(జారీ చేసే రిజిస్టర్)

46. ప్రయోగశాలకు అవసరమైన పరికరాలను, రసాయనాలను కొనడానికి ఏ కంపెనీకి ఆర్డర్లను ఇచ్చిందీ తెలియజేసే ఆర్డర్ కాపీలను ఏ రిజిస్టర్‌లో పొందుపర్చాలి?

జ. ఆర్డర్ రిజిస్టర్

47. రాబోయే సంవత్సరానికి (లేదా) ప్రత్యేకంగా అవసరమయ్యే పరికరాలను కొనాలనుకున్నప్పుడు ఏ రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలి?

జ. అవసరతల రిజిస్టర్

48. ప్రయోగశాలకు కావాల్సిన పరికరాలను కొనేటప్పుడు ఎటువంటి కంపెనీలకు ఆర్డర్ ఇవ్వాలి?

జ. నిబంధనలను అనుసరించి తక్కువ ధరకు సరఫరా చేసే కంపెనీలకు

49. ప్రత్యామ్నాయ బోధనోపకరణాలను ఏర్పరచడంలోని ప్రధాన సూత్రం?

జ. ఖర్చులేకుండా/ తక్కువ ఖర్చుతో కూడిన పరికరాలు

50. ప్రాథమిక పాఠశాలలో విద్యా ప్రమాణాలను మెరుగు పరచడం కోసం ఏర్పరిచిన నల్ల బల్ల ప్రక్రియ పథకంలోని బోధనాభ్యసన సామగ్రి కింద ఉన్న వస్తువులు?

జ. 35 వస్తువులు

51. బోధనాభ్యసన ప్రక్రియలో సైన్స్ కిట్ ఉద్దేశం ?

జ. చిట్టి చిట్టి ప్రయోగాలతో విషయ అవగాహనని కల్పించడం ?

52. ప్రాథమిక సైన్స్ కిట్‌లోని వస్తువుల సంఖ్య?

జ. 76 వస్తువులు

53. విడిచిన గాలిలో నీటి ఆవిరి ఉంటుందని చూపడానికి ఉపయోగించే బోధనోపకరణం?

జ. సమతల దర్పణం

54. ఆకులు నీటిని విడుదల చేయడమనే ప్రయోగాన్ని చూపేందుకు ఉపయోగించే బోధనోపకరణం?

జ. ప్లాస్టిక్ సంచులు

55. వస్తువులు నునుపు, గరుకు తలాలపై జారడానికి కావాల్సిన బలాలను గణించడానికి సులభంగా లభ్యమయ్యే బోధనోపకరణం

జ. స్ప్రింగ్ త్రాసు

SAKSHI

56. తరగతి గదిలో రాత్రింబవళ్లు ఏర్పడడాన్ని ప్రయోగం ద్వారా చూపేందుకు ఉపయోగించే బోధనోపకరణం?

జ. టార్చిలైట్

57. అంటువ్యాధులు ప్రబలినప్పుడు నీటికి ఏ రసాయనం కలిపి తాగడానికి అనువుగా చేస్తారు?

జ. పొటాషియం పర్మాంగనేట్

58. పండ్లను/ కాయగూరలను వాడేటప్పుడు వాటిని శుభ్రం చేయడానికి ఉపయోగించే రసాయనం?

జ. విలీన పర్మాంగనేట్

59. ప్రాథమికోన్నత పాఠశాలలకు ఇంటిగ్రేటెడ్ సైన్స్ కిట్‌ను సరఫరా చేసిన వారు ?

జ. మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ

60. సమగ్ర విజ్ఞాన శాస్త్ర బోధన పేటికలోని వస్తువులు ?

జ. 107

61. ఇంటర్‌నెట్లో వాడే (.com) దేన్ని సూచిస్తుంది?

జ. కంపెనీ

62. URL లోని (.org) దేన్ని సూచిస్తుంది?

జ. లాభాపేక్ష రహిత సంస్థ

63. ప్రైమరీ స్కూల్ కిట్‌ను ఎవరు రూపొందించారు?

జ. NCERT

64. ప్రైమరీ సైన్స్ కిట్‌లోని వస్తువులు ఎన్ని రకాలు?

జ. మూడు

65. దూరదర్శన్‌లో టెలిస్కూల్ కార్యక్రమాలను ఏ సంవత్సరం నుంచి ప్రసారం చేస్తున్నారు?

జ. 1986

66. URL లోని చివరి భాగం (.net) అనేది దేన్ని తెలియజేస్తుంది?

జ. కమ్యూనికేషన్స్ సంస్థ

67. విద్యా శిక్షణా సంస్థల ఛాత్రోపాధ్యాయులకు, అక్కడి అధ్యాపకులకు ప్రత్యక్ష లేదా రికార్డు చేసిన పాఠ్యాంశాలను వేటి ద్వారా ప్రసారం చేస్తున్నారు?

జ. SAPNET

68. సమగ్ర విజ్ఞాన శాస్త్ర బోధన పేటికను ఎవరు రూపొందించారు?

జ. NCERT

69. స్వీయ అనుభవాల ద్వారా మనిషి పొందే విజ్ఞానాన్ని ఏమంటారు?

జ. వైజ్ఞానిక విద్యానుభవం

70. జిల్లా వైజ్ఞానిక కేంద్రానికి చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?

జ. కలెక్టర్

71. అభివృద్ధి చెందని ప్రాంతాల్లోని ప్రజలకు, గిరిజనులకు వైజ్ఞానిక దృక్పథాన్ని కల్గించి వారిలోని మూఢనమ్మకాలను తొలగించడానికి కృషి చేసేవి?

జ. జిల్లా వైజ్ఞానిక కేంద్రాలు

72. విద్యార్థుల్లో సహజమైన కుతూహలాన్ని సృజనాత్మకతను పెంపొందించేది?

జ. విజ్ఞాన శాస్త్ర వస్తు ప్రదర్శన శాల

73. మ్యూజియం అనే పదం mouseion అనే గ్రీకు పదం నుంచి ఉద్భవించింది. దీని అర్థం?

జ. విద్యాధిదేవతల నిలయం

74. విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ టెక్నలాజికల్ మ్యూజియం ఎక్కడ ఉంది?

జ. బెంగళూరు

75. విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి తోడ్పడేవి?

జ. వైజ్ఞానిక సంఘాలు

76. విద్యార్థుల్లోని అంతర్గత శక్తులు, వారి భావావేశ సన్నివేశాలు, విజ్ఞాన జిజ్ఞాసలను బహిర్గతం చేసేవి?

జ. వైజ్ఞానిక ప్రదర్శనలు

77. ఓ పాఠ్యాంశం గురించి ప్రత్యక్షానుభవం కల్గించడానికి విద్యార్థులను పాఠశాల పరిసరాల్లోకి తీసుకుని వెళ్లడాన్ని ఏమంటారు?

జ. క్షేత్ర పర్యటన

78. మొట్టమొదటిసారిగా సంచార వస్తు ప్రదర్శనశాలను తయారుచేసినవారు?

జ. లండన్‌లోని విక్టోరియా ఆల్బర్ట్ మ్యూజియం వారు

79. NCERT వారు ఏ సంవత్సరంలో సంచార విజ్ఞాన శాస్త్ర తరగతి గది ఏర్పాటు చేశారు?

జ. 1972–73

80. 1953లో సంచార విజ్ఞాన ప్రదర్శనశాలను ఏర్పాటు చేసింది?

జ. UNESCO

81. హెర్బేరియం అంటే?

జ. ఎండబెట్టి భద్రపరిచిన మొక్కల ఆల్బమ్

82. హెర్బేరియంలోని మొక్కల నమూనాలు బూజు పట్టకుండా ఉండటానికి ఏ ద్రావణం కలపాలి?

జ. మెర్క్యూరిక్ క్లోరైడ్, మిథైల్ ఆల్కహాల్(100మి.లీ.)

83. మొక్కలకుండే సహజసిద్ధమైన వాతావరణాన్ని తెలుసుకోవడానికి విద్యార్థులకు ఉపయోగపడేది?

జ. వైవేరియమ్

84. సహజ సిద్ధమైన వాతావరణంలో ఉభయచరాలు, భూచరాలైన జీవుల జీవన విధానం గురించి ప్రత్యక్ష అనుభవం విద్యార్థుల్లో కలిగించడానికి తోడ్పడేవి?

జ. టెర్రేరియం

85. భూచర కల్పిత స్థావరాన్ని ఏమంటారు?

జ. టెర్రేరియం

86. ఖగోళ శాస్త్ర విషయాలను ప్రదర్శించే భవనం పేరు?

జ. నక్షత్రశాల

87. ప్రాచీన నక్షత్రశాల నమూనాని ఏమంటారు?

జ. ఒర్రేరి

88. హెర్బేరియం రూపొందించడంలో విద్యార్థిలో అభివృద్ధి చెందేవి?

జ. నైపుణ్యం

89. నీటి మొక్కలను, జలచరాలను పెంచేందుకు వాడే గాజు తొట్టిని ఏమంటారు?

జ. అక్వేరియం

90. ప్రకృతి సిద్ధ ప్రయోగశాల ?

జ. బడితోట

91. బోధనోపకరణాలని ఎన్ని రకాలుగా వర్గీకరించారు?

జ. 5

92. టెర్రేరియం, వివేరియం, హెర్బేరియం అనేవి ఏరకమైన బోధనోపకరణాలు?

జ. కృత్య పరికరాలు

SAKSHI

93. నల్లబల్ల,చార్టులు, నమూనాలు, బులిటెన్ బోర్డు అనేవి ఏ రకమైన బోధనోపకరణాలు?

జ. దృశ్య పరికరాలు

94. అర్థసహిత పదాలను తయారుచేసి వాటి సాయంతో బోధించడానికి ఉపయోగపడే బోధనోపకరణాలు?

జ. స్మృతి పరికరాలు

95. ఓ సంస్థ రూపాన్ని (లేదా) జంతు వృక్ష వర్గాల వివరణలను తెల్పడానికి వాడే చార్టు?

జ. ఫ్లోచార్టు లేదా ఆర్గనైజేషన్ చార్టు

96. వాస్తవ వస్తువులకు ప్రతీకలు ?

జ. నమూనాలు

97. సీసాలో భద్రపరచిన జంతు లేదా వృక్షాలను ఏమంటారు?

జ. మాదిరులు లేదా స్పెసిమన్లు

98. ప్రాథమిక పాఠశాల బాలబాలికలకు, ఉపాధ్యాయులకూ Teleschool ను ఏసంవత్సరం నుంచి ప్రసారం చేస్తున్నారు?

జ. 1986

99. చెక్కమీద గరుకుగా ఉన్న ప్లానల్ గుడ్డను అంటించడం ద్వారా ఏ బోర్డును తయారు చేయొచ్చు?

జ. ప్లానల్ బోర్డు

100. ఎడ్గార్‌డేల్ అనుభవ శంఖువులో క్షేత్రపర్యటనలు అనే అంశం ఎన్నవది?

జ. 5వది

101. మాదిరులను సహజ పరిస్థితుల మధ్య ఉంచి ప్రదర్శిస్తే ఆ బోధనోపకరణం ?

జ. డయోరమా

102. హైక్సా చట్ర పరికరం ఉపయోగం?

జ. చిన్న కర్రముక్కలు కోయడానికి

SAKSHI